మంత్రికి లక్ష మెజార్టీ ఇవ్వాలి

- తొమ్మిదేండ్లలో నియోజవర్గం ఎంతో అభివృద్ధి
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్
- 24,11,18, వార్డుల్లో బీఆర్ఎస్ నాయకుల ముమ్మర ప్రచారం

గోపాల్ పేటలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వనపర్తి, అక్టోబర్ 19 : నియోజకవర్గ అభివృద్ధిని మరింత కొనసాగించాలంటే మంత్రి నిరంజన్‌రెడ్డిని లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ జిల్లా అ ధ్యక్షుడు గట్టుయాదవ్ పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలోని 24, 11,18, వార్డుల్లో గట్టుయాదవ్‌తోపాటు ఆయా వార్డుల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ రమే శ్‌గౌడ్, వార్డుల బాధ్యులు ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గట్టుయాదవ్ మాట్లాడుతూ తొమ్మిందేండ్లలో నియోజకవర్గంలో ప్రతి పల్లెకూ సాగునీరుతోపాటు పట్టణాలను ఇంత అభివృద్ధి చేసిన నాయకుడు ఎవరూ లేరన్నారు. పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి మన కండ్ల ముందే కనబడుతుందని, ఈ చరిత్రను ఎవరూ మార్చలేరని వ్యాఖ్యానించారు. గతంలో ఇరుకైన రోడ్లతో ఎన్ని ప్రమాదాలు జరిగినా విస్తరణ చేపట్టేందుకు సాహసించలేదన్నారు. ఈ తొమ్మిందేండ్లలో ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడిగా, మంత్రిగా కొనసాగుతూ ఎన్నో అభివృద్ధి పనులకు పెద్ద ఎత్తున నిధులు తీసుకొచ్చిన ఘనత మంత్రి నిరంజన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. నాటి నుంచి వనపర్తికి విద్యాపర్తిగా ఉన్న కీర్తిని మరింత రెట్టింపు క్రమంలో జిల్లా కేంద్రానికి మెడికల్, వ్యవసాయ, ఇంజినీరింగ్ కళాశాలలను తీసుకొచ్చారన్నారు. పట్టణవాసులకు ఆహ్లాదం పంచే దిశగా పలు ప్రాంతాల్లో మరుగున పడిన పార్కులను పునరుద్ధరించి చిల్డ్రెన్ పార్కులుగా, ఓపెన్ జీమ్‌లుగా తీర్చిది ద్దారన్నారు. ప్రతి సామాజిక వర్గ విద్యార్థుల ఉన్నత చదువుల కల నేరవేర్చేందుకు రెసిడెన్షియల్ డిగ్రీ, జూనియర్ కళాశాల ఏర్పాటు చేశారని, అలాగే స్వయం శక్తి మహిళా గ్రూపులకు సొంత భవనాల నిర్మాణం చేపట్టారన్నారు. అర్హులైన వారికి డబుల్ బెడ్రూం ఇండ్లు, గృహలక్ష్మి పథకం అందిస్తున్నారన్నారు. అంతకుముందు బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోను అందించి ప్రజలకు వివరించారు. రాష్ట్రంలో మరో సారి కేసీఆర్ ప్రభుత్వాని బలపర్చి హ్యాట్రిక్ విజయం అందిద్దామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఆశోక్‌కుమార్, బాలరాజు, వెంకటయ్య గౌడ్, నర్సింహ, రాజశేఖర్, గంధం పరంజ్యోతి, కౌన్సిలర్ గంధం

జిల్లా కేంద్రంలో 11వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ వార్డు బాధ్యులు

సత్యమ్మ, శరవంద, శాంతన్న, నందిమల్ల సుబ్బు, చిన్నారెడ్డి, నిరంజన్, జయరాంయాదవ్, విజ య్, శ్రీనూ నాయక్, రమేశ్ పాల్గొన్నారు.

జోరుగా ఇంటింటి ప్రచారం

ఖిల్లాఘణపురం, అక్టోబర్ 19 : మండలంలోని వివిధ గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు గురువారం ఎన్నికల ప్రచారాన్ని జోరుగా నిర్వహించారు. మండలంలోని మహ్మదుస్సేన్‌పల్లి, వెనకితండా, కర్నెతండా, ఆముదంబండ తండా, ఊరంచుతండాల్లో ఇంటింటికీ తిరుగుతూ గత పదేండ్లలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలు, రాబోయే ఎన్నికల మ్యానిఫెస్టోలోని పథకాలను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గాన్ని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అభివృద్ధి చేశారని , ఖిల్లా ప్రాంతానికి సాగునీరు తీసుకొచ్చి సస్యశ్యామలం చేసిన ఘనత మంత్రికే దక్కుతుందని నా యకులు అన్నారు. బీఆర్ఎస్ పార్టీతోనే పేదల జీవతాలు బాగుపడతాయన్నారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు కల్లబొల్లి మాటలు చెప్తారని, ఆయా పార్టీలు ఇతర రాష్ట్రాల్లో అధికారంలో ఉన్నాయని ఆ రాష్ట్రాల్లో పేదల జీవితాలు అగమ్యగో చరంగా ఉన్నాయన్నారు. బీఆర్ఎస్ పార్టీకి ఓటువేసి మరోసారి పార్టీని గెలిపించు కుందామని, నియోజకవర్గంలో మంత్రి నిరంజన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించు కుందామని ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ఉన్నారు.

అభివృద్ధి ప్రదాతను భారీ మెజార్టీతో గెలిపించుకుందాం

పెద్దమందడి, అక్టోబర్ 19 : నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందామని సింగిల్‌విండో అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరిగే శాసనసభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించుకుందాన్నారు. రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి ప్రజల కండ్లముందే కనిపిస్తుందని అభివృద్ధిని చూసి ప్రజలు బీఆర్ఎస్ పార్టీని ఆశీర్వదించాలన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన మంత్రిని భారీ మెజార్టీతో గెలిపించుకుందామన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాలు, వచ్చే ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ ఇంటింటి ప్రచారం చేశారు. అదేవిధంగా మండలంలోని ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పెద్దమందడి బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు సేనాపతి, ఎంపీటీసీ చెన్నమ్మ, సీనియర్ నాయకులు పల్లె సత్యనారాయణ, పురుషోత్తంరెడ్డి, కురుమూర్తి, వార్డు సభ్యులు కృష్ణయ్య, నందిమల్ల కురుమూర్తి, కొమ్ము శ్రీనివాసులు, బ్రహ్మయ్య, మల్లేశ్, రాములు, మురళీ గౌడ్, శ్రీనివాసులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గోపాల్ పేట మండలంలో..

గోపాల్‌పేట, అక్టోబర్ 19 : వచ్చే నెల జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో నియోజ కవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీచేస్తున్న మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిం చాలని కోరుతూ గురువా రం గోపాల్‌పే ట, రేవల్లి, ఏదుల మండలా ల్లోని బీఆర్ఎస్ నాయ కులు ఇంటింటి ప్రచారం నిర్వ హించారు. బీఆర్ఎస్ ప్రకటించిన మ్యానిఫెస్టోలోని ప్రజా సంక్షేమ పథకాలను గ్రామస్తులకు వివరిస్తూ ఇంటింటి ప్రచారం చేశారు. మండల కేంద్రంలో నిర్వహించిన ప్రచారంలో వైస్ ఎంపీపీ చంద్రశేఖర్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు గుండ్రాతి రాజేశ్ గౌడ్, నాయకులు వడ్డె గోపాల్, నాగరాజు ఉన్నారు.

జిల్లా కేంద్రంలో 24వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్

18వవార్డులో ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్న మార్కెట్ చైర్మన్ రమేశ్‌గౌడ్

పెద్దమందడి మండలంలో వివిధ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★ ధమాకా తగ్గింపు ప్రతి ప్లాట్‌పై ' 1 ' లక్ష రూపాయలు మరియు 5 గ్రాముల బంగారం ఉచిత బహుమతి. ఇట్టి అవకాశం ఈ నవరాత్రులు మొదలు దీపావళి వరకు మాత్రమే. కొత్త కలెక్టరేట్ దగ్గర, అమిస్తాపూర్, మహబూబ్‌నగర్. త్వరపడండి.

Cont. 7799955358, 7799955357

NT-MBNR

WANTED

★ సోనాలికా షోరూం శ్రీలక్ష్మీట్రాక్టర్స్ కల్వకుర్తిలో పని చేయుటకు సేల్స్‌మెన్లు, రిసెప్షనిస్ట్ (లేడిస్) కావలెను. Call +91 9059899575, 9885781835, 9398226899

NT-MBNR

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.

NT-320501-All

PLOT FOR SALE

★కల్వకుర్తి నుండి జెడ్చర్ల హైవే ఫేసింగ్ ఉరుకొండ మండల్ గేట్ దగ్గర DTCP లేఅవుట్‌లో అన్ని డెవలప్‌మెంట్‌లతో ప్లాట్లు కలవు. Ph: 9603444402, 9966087871.

NT-310400

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

CHANGE OF NAME

I, MOHAMMED HASHAM BIN SALAM S/o SALAM BIN ABDUL AZEEZ, R/o H.No: 1-1-81/B/7, Mothinagar, Mahabubnagar Dist, TS-509001, My old Name is MOHAMMED HASHAM S/o SALAM BIN ABDUL AZEEZ, I have changed name as MOHAMMED HASHAM BIN SALAM

ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది

ఎస్. హేమలత భర్త ఎస్. వెంకటేశ్ గౌడ్, వయస్సు: 45 సం॥లు. వృత్తి: ప్రైవేట్ ఉద్యోగి, ఇ.నెం: 2-48, రాజనగర్ గ్రామము, వనపర్తి మండలం, వనపర్తి జిల్లా. నా యొక్క ప్లాట్‌కు సంబంధించిన ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ నంబర్ 1785/1999 గల డాక్యుమెంట్ తేది: 06/10/2023 నాడు రిజిస్ట్రేషన్ ఆఫీస్ నుండి రాజీవ్ చౌక్ SBI Bank కీ వెళ్ళే మార్గ మధ్యలో బైక్ పై నుండి క్రింద పడిపోయాయి. కావున ఇట్టి డాక్యుమెంట్ ఎవరికైనా దొరికినచో క్రింది నంబర్‌కు సంప్రదించి తగిన పారితోషికం పొందగలరు.

సెల్: 87909 90658

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794